# పీఏసీఎస్ స్థలాన్ని పశువుల సంతకు కేటాయించడం సరికాదు



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ పట్టణ కేంద్రంలో రైతుల అవసరాల కోసం కేటాయించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ స్థలాన్ని పశువుల సంత నిర్వహణకు వినియోగించాలనే ప్రయత్నాలను విరమించుకోవాలని సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమనగల్లు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఏసీఎస్ సొంత భవనం పట్టణానికి దూరంగా గుర్రంగుట్ట ప్రాంతంలో ఉండటంతో రైతులు ఎరువులు, విత్తనాలు మరియు ఇతర వ్యవసాయ సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు 2006లో మండల పరిషత్ ఆధీనంలోని క్వార్టర్స్‌లో ఒక భవనాన్ని కార్యాలయ నిర్వహణ కోసం కేటాయించారని గుర్తుచేశారు. అప్పటి నుంచి రైతులకు అందుబాటులో ఉండే ఈ కేంద్రం ద్వారా వివిధ సేవలు సమర్థవంతంగా అందుతున్నాయని పేర్కొన్నారు. ఆమనగల్లు బస్టాండ్ సమీపంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న మండల పరిషత్ క్వార్టర్స్‌ను అధికారికంగా పీఏసీఎస్ అవసరాల కోసం కేటాయించగా, గత ఎన్నో సంవత్సరాలుగా అదే ప్రాంతంలో కార్యాలయం కొనసాగుతూ రైతులకు సేవలందిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఆ స్థలంలో పశువుల సంత ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేటాయించిన స్థలాన్ని ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం సమంజసం కాదని, వ్యవసాయ రంగానికి ఉపయోగపడే విధంగానే కొనసాగించాలని వారు కోరారు. రైతులకు అందుబాటులో ఉన్న ఈ కార్యాలయాన్ని యథాతథంగా కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో వైస్ చైర్మన్ ధోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, దూల్య నాయక్, సర్పంచులు శ్రీను నాయక్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ ధోనాదుల కుమార్, మాజీ సర్పంచ్ చందు నాయక్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, వడ్డెమోని శివకుమార్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, పూసల భాస్కర్, విటాయిపల్లి రమేష్, గండికోట శంకర్, పరమేష్, గుజ్జరి గోపి, పంతు నాయక్, వస్పుల రంజిత్, లందం యాదయ్య, లందం యాదగిరి, వస్పుల లడ్డు, లందం శివ, గోరటి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు వేలం..



14 వాహనాల విక్రయంతో ప్రభుత్వ ఖజానాకు రూ.4.22 లక్షల ఆదాయం

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తిలో నిర్వహించిన ఈ వేలం విజయవంతంగా సాగింది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేలంలో మొత్తం 18 వాహనాలను విక్రయానికి ఉంచగా, వాటిలో 14 వాహనాలు కొనుగోలుదారులను దక్కించుకున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర రూ.2.95 లక్షలు మాత్రమే ఉండగా, వేలంలో కొనుగోలుదారుల మధ్య పోటీ నెలకొనడంతో జీఎస్టీతో కలిపి మొత్తం రూ.4,22,016 ఆదాయం లభించింది. దీంతో ప్రభుత్వానికి అంచనాలకు మించి అదనపు ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయాలు తదితర ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడి స్వాధీనం చేసుకున్న వాహనాలను చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ చర్యలు ఒకవైపు అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే కాకుండా, మరోవైపు ప్రభుత్వ ఆదాయ వనరులను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారి డి. గాయత్రి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేలం కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జె. వెంకట్‌రెడ్డి, సిబ్బంది జంగయ్య, మునీందర్, చంద్రశేఖర్, జనార్దన్‌రెడ్డి, సిద్ధార్థ్, అనిల్, తేజశ్రీ, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఖాతాల్లో రూ.2.54 కోట్లు జమ



మక్కల కొనుగోలు వేగవంతం

రైతులకు అండగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్రాంరెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి పీఏసీఎస్ పరిధిలోని వెల్జాల్ మక్కల కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వెల్జాల్ కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 700 మంది రైతుల నుంచి 42,365.50 క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. తలకొండపల్లి, ఆమనగల్, కడ్తాల్, మాడుగుల మండలాలకు చెందిన రైతులు ఈ కేంద్రం ద్వారా 21,181 సంచుల మక్కలను విక్రయించినట్లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో బుధవారం 178 మంది రైతుల ఖాతాల్లో రూ.2,54,17,200లు జమ చేసినట్లు చర్ల వెంకట్ రెడ్డి తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించిన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన చెల్లింపులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ, పంట కొనుగోళ్లతో పాటు సకాలంలో చెల్లింపులు జరిపి రైతులకు భరోసా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన రైతుల చెల్లింపులు కూడా త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు




కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తాం

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ రావు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వంగూరు మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహా ధర్నా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రావు తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులను నిరసిస్తూ ప్రజా పాలన అంటే ప్రజలపై రైతులపై కేసులు పెట్టడం కాదు అని మండల అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ మండల పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంకు సురేందర్, అక్కి ఎల్లా గౌడ్, మైనర్టీ నాయకులు సయ్యద్ నిజముద్దీన్, బండపల్లి భాస్కర్ బండపల్లి జంగయ్య మరియు లట్టుపల్లి మురళి,బండపల్లి శివకుమార్,అక్కి మురళి, లట్టుపల్లి సుమన్, నారామోని జంగయ్య బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



ఎక్సైజ్ అధికారులను కలిసిన వెల్దండ కల్లుగీత సహకార సంఘం నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో నీ గీత కార్మికుల సంక్షేమం, ఉపాధి భద్రతతో పాటు ఈతవనాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ వెల్దండ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు శనివారం ఎక్సైజ్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రీ దేవి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జే. వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్సైలను కలిసి గీత కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గీత కార్మికుల జీవనోపాధికి సంబంధించిన అంశాలు, ఈతవనాల పెంపకం, గీత సహకార సంఘం భూమిలో మొక్కల నాటకం, కార్మికుల సంక్షేమ చర్యలపై చర్చించారు. అలాగే అర్హులైన గీత కార్మికులకు ప్రభుత్వ పెన్షన్లు మంజూరు చేయడం, సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పించడం వంటి అంశాలను అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. గీత కార్మికుల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వెల్దండ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్, గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు మట్ట మదన్‌కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు విష్ణు గౌడ్, కార్యదర్శి కృష్ణయ్య గౌడ్, డైరెక్టర్లు మట్ట శంకరయ్య గౌడ్, మట్ట నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



40 సిమెంట్ బస్తాలు అందజేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీకీ చెందిన శానామోని శ్రీశైలం తండ్రి శానామోని కిష్టయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తర్వాత సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఇంటి నిర్మాణానికి 40 సిమెంట్ బస్తాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన కుటుంబ సభ్యులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో,బాధిత కుటుంబ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రాబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)




తలకొండపల్లి మండలశీలోనీ ఖానాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పేరుమల్ల సుధాకర్ తండ్రి బిక్షపతి నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక నాయకుల ద్వారా మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. యాదయ్య శ్రీకాంత్ శ్రీకాంత్ మహేష్ జంగయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలో నీ వెల్జాల్ గ్రామంలో పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఆశాజ్యోతి నింపుతోంది. ఈ క్రమంలో తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో మరో లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం కీలక దశకు చేరుకుంది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా పోషమోని దేవకమ్మ (కీర్తిశేషులు పి. నారాయణ భార్య) నివాస గృహ స్లాబ్ పనులకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఉప సర్పంచ్ అజీజ్,మాజీ ఎంపీటీసీ అంబాజి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సింహులు, అశోక్‌బాబు, తిరుమణి కృష్ణవేణి, హీనా బేగం ఆరిఫ్ పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇల్లు త్వరితగతిన పూర్తయ్యేలా అందరూ సహకరించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని గుండ్లగుంటపల్లి పరిధిలోని జంగాల గూడెం కాలనీ కి చెందిన కొండపల్లి ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక్ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్, ఉప సర్పంచ్ కొండల్, నాయకులు శ్రీనివాస్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారి త్రబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబానికి చేయూత

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన కృష్ణయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో కృష్ణయ్య ఇంటికి సిమెంటును అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు దారమోని గణేష్,గ్రామ మాజీ వార్డు సభ్యులు ఖాజా, రాజేందర్ రెడ్డి,మల్లేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



